తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నాం : ఎంపి రెడ్డెప్ప

-మాజీ మంత్రి అమర్ కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడ్డారు !

రామకుప్పం, మార్చి 9 ప్రభాతవార్త : సిఎం వైఎస్ జగన్‌పాలనలో ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నామని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. శనివారం రామకుప్పంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి అవాకులు చెవాకులు పేల్చడం మానుకోవాలన్నారు. ఆయన టిడిపి తీర్థం పుచ్చుకుని మంత్రిగా కోట్ల రూపాయల అక్రమా లకు తెరతీశారని విమర్శించారు. గతంలో పలమనేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏం చేశారో అమరనాథరెడ్డి తెలపాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో నూతన రోడ్లు, గ్రామాల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ సచివా లయాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటుచేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో పలమనేరు నుంచి మరలా ఎమ్మెల్యే వెంకటేగౌడ యాభైవేల పైచిలుకు ఓట్లతో గెలుస్తారన్నారు. కార్యక్రమంలో పరిశీలకుడు రెడ్డెప్ప, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచులు మురళి, రాజగోపాల్, నేతలు రవినాయక్, యశ్వంత్‌రెడ్డి, సిద్ధప్ప పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్

# పులికాట్ ముఖ ద్వారం పనులకు 248 కోట్లు



పులికాట్ ముఖ ద్వారం పనులను పరిశీలిస్తున్న ఎంపి గురుమూర్తి, జిల్లా కలెక్టర్

వాకాడు, మార్చి 9 ప్రభాతవార్త : పులికాట్ సముద్రపు ముఖ ద్వారం అభివృద్ధి పనులకు 248 కోట్ల రూపాయలు మంజూరై త్వరలో పనులుజరుగు తాయని తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి అన్నారు. శనివారం ఎంపీ గురుమూర్తితో పాటు జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ, గూడూరు వైకాపా ఇన్చార్జి మురళీధర్, వాకాడు సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, అధికారులు వాకాడు మండలం నవాబ్ పేట బంగాళాఖాతం సముద్ర ముఖ ద్వారం పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఈ సముద్రపు ముఖ ద్వారం వలన మత్స్యకారులకు జీవనోపాధి మెరుగు పరుచుకుంటారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముద్రపు ముఖ ద్వారం పూడికతీత పనులకు 248 కోట్ల రూపాయిలు మొదటి విడుదగా మంజూరు చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పులికాట్ ముఖ్య ద్వారాపూడి తీతసంబంధించిన పనులను నివేదికలు ఇప్పటికే ప్రభుత్వానికి చేరాయని, తదితర అంశాలపై రాష్ట్రప్రభుత్వానికి చేరాయని, తదితర అంశాలపై ప్రభుత్వానికి అందచేస్తామన్నారు. వాకాడు సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి పులికాట్ ముఖ ద్వారం పూడికతీత ద్వారా ఈ ప్రాంతంలోనివసిస్తున్న అనేక మంది మత్స్య కారులు వారి జీవనశైలి పెంపొందించుకుని అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు వైకాపా ఇన్చార్జి మేరిగ మురళీధర్, గూడూరు ఆర్డీఓ కిరణ్‌కు మార్, తహశీల్దార్ నరసింహారావు, ఉప సర్పంచ్ వెంకటరత్నం, సర్పంచ్ లక్ష్మీ, వాకాడు వ్యవసాయ సలహామండల అధ్యక్షులు అజిత్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి మధుసూధన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఇద్దరు సి.ఐ.లపై మహిళా కమీషన్‌కు ఫిర్యాదు

-చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి



తిరుపతిరూరల్, మార్చి 9 ప్రభాతవార్త: పేదల ఇళ్ళుకూల్చుతుండగా, పేదలకు అండగా నిలిచిన తనపై దురుసుగా ప్రవర్తించి, తన కాలు గాయానికి కారకులైన ఆ ఇద్దరు సి.ఐ.లపై మానవ హక్కుల, మహిళా కమీషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి తెలిపారు. శనివారం రఘనాథ్ రిసార్ట్స్‌లోని పులివర్తి నాని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడారు. తుమ్మలగుంటలో పేదోళ్ళు మఠం స్థలంలో నిర్మించుకున్న ఇళ్లలను నిర్ధాక్ష్యణ్ణంగా కూలదోసారని, ప్రశించినందుకు ఈస్ట్ సి.ఐ మహేశ్వరరెడ్డి, రేణిగుంట సి.ఐ. మల్లిఖార్జునరెడ్డిలు దురుసుగా ప్రవర్తించి గాయపరిచారని తెలిపారు. మఠం స్థలంలో పేదలు నిర్మించుకున్న ఇళ్లను కూల్చే సమయంలో నా భర్త నానిని ఎందుకు హౌస్ చేసారని, ఎమ్మెల్యే కొడుకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎందుకు హౌస్ అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. రెండు పర్యాయాలు తనపై దాడులు జరిగాయని, రాబోయే కాలంలో ప్రతికార చర్య తీసుకుంటానని హెచ్చరించారు. శ్రీ హథీరాంజీ మఠం భూములు అమ్మకూడదు, కొనకూడదూ...కానీ ఎమ్మెల్యే తమ్ముడే మఠం భూములను పేదలకు విక్రయించి సోమ్ముచేసుకున్నాడని ఆరోపించారు. పేదలు నిర్మించుకున్న ఇండ్లకు విద్యుత్ మీటర్లు, ఇంటి పన్నుల చెల్లింపుల కొరకు పంచాయతీ కార్యధర్శి నో-అబ్జెక్సన్ సర్టిఫికేట్స్ జారీ చేయడం ఎంతవరకు సబబు అని, ఎమ్మెల్యే కనుసన్నలలోనే ఈ తంతు జరిగిందని తెలిపారు. అధికారాన్ని అడ్డుకున్న పేదల జీవితాలతో చెలగాటం ఆడరాదన్నారు. ఆ ఇద్దరు సి.ఐలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# లాహిరి... లాహిరిలో! తెప్పల్లో విభూదీశుడు

## -పరవశించిన భక్త జనం

### -దేవస్థానం సొంతంగా తయారు చేసుకున్న తెప్పలు

శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త: భక్తవత్సులని తెప్పోత్సవం శనివారం రాత్రి కన్నుల పండువగా సాగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా రాత్రి ఇక్కడి నారధపుష్కరిణిలో భోళాశంకరుడు దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారితో కలిసి తెప్పోత్సవంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం వరకు పురవీధుల్లో రథోత్సవంలో పాల్గొన్న స్వామిఅమ్మవార్లను ఆలయంలోని అలంకార మండపంలో ప్రతిష్టించారు. రాత్రి తెప్పోత్సవానికి రాజేష్‌గురుకుల్ వారి సహచరులు ముస్తాబు చేసి బోయిల మోతతో నారధపుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. అక్కడ టిటిడి నుంచి తెప్పించిన తెప్పల్లో స్వామిఅమ్మవార్లను ప్రతిష్టించారు. ఆలయ అర్చకుల్లో ఒకరైన డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ హారతులివ్వగా వేదపండితులు వేదమంత్రాలను గోషిస్తుండగా కైలాసనాధుడు సోమస్కందమూర్తిగా తెప్పల్లో విహరించగా, జ్ఞానప్రసూనాంబ అమ్మవారు మరో తెప్పల్లో ఐదు సార్లు ప్రదక్షిణలు చేశారు. టిటిడినుంచి వచ్చిన నిపుణులను తెప్పలను సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలతో మనోహరంగా రూపొందించారు. తెప్పల్లో ఉభయదారులు, వేదపండితులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహాణాధికారి వి.యస్ నాగేశ్వరరావు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

**కిటకిటలాడిన భక్తజనం :**

ఆదివారం దేవస్థానం అధికారులకు అంచనాలకు మించి భక్తులు తెప్పోత్స వాల్లో హాజరయ్యారు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది ఎంతో పకడ్బందీగా చేపట్టారు. అంతేకాక పోలీసులు కూడా గట్టీ భద్రత ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాన్ని ఇఓటు పిఏ పర్యవేక్షించగా, వ్యాఖ్యాతగా స్వర్ణమూర్తి వ్యవహరించారు. తెప్పోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలో స్వామి అమ్మవార్లను చక్కగా అలంకరించారు. బోయిలు పుర వీధుల్లోంచి మేళ తాళాలు, నృత్యాలతో ముందుకు సాగారు. ఓవైపు



నారద పుష్కరిణిలో విహరిస్తున్న స్వామి అమ్మవార్లు

పోలీసులు, మరోవైపు సెక్యూరిటి సిబ్బంది పాల్గొన్నారు.

**ముందుజాగ్రత్త చర్యలు:**

శ్రీకాళహస్తీశ్వరుని తెప్పొత్సవానికి సంబంధించి కొత్తగా రూ. 27లక్షలతో తెప్పలు తయారు చేసారు. వారం రోజులుగా ఇఓ వి.యస్ నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ఆయన స్వయంగా పరిశీలించారు. ఇఇ నూకారత్నం సారధ్యంలో వారి సిబ్బంది పర్యవేక్షించారు. కాగా తెప్పల్ని ఎంతో చక్కగా ముస్తాబు చేశారు. రెండు తెప్పల్ని పూలతో ముంచెత్తారు.

**ఇదెక్కడి జనం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలంటే భక్త జనుల సందడే సందడి. శనివారం రాత్రి తెప్పొత్సవానికి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. స్థానిక భక్తులే కాక చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన జనం కూడా నారదపుష్కరిణి వద్దకు చేరుకోవటంతో కాలుమోపటానికి కూడా స్థలం లేని పరిస్థితి చోటు చేసుకుంది. తెప్పొత్సవం సందర్భంగా కోనేరును విద్యుత్ దీపాలమయం చేశారు. అయితే డిఎస్‌పి ఉమామహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి అర్బన్ సిఐ నరసింహారావు వారి సిబ్బంది చక్కటి బందోబస్తు ఏర్పాటు చేసారు.

# చిత్తూరులో నువ్వా... నేనా!?

- జగన్ పథకాలు, వ్యక్తిగత సేవతో ప్రజల్లోకి వైకాపా అభ్యర్థి విఎన్ఆర్
- పార్టీకి దూరమైన నేతలతో గురజాల ముందడుగు

చిత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకాక ముందే చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కింది. అధికార వైకాపా, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు ఆర్థికంగా బలమైన అభ్యర్థులను చిత్తూరు ఎన్నికల బరిలో నిలపడంతో అప్పుడే ప్రచారం హోరెత్తుతోంది. వైకాపా మాజీ ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ ఎంసి విజ యానందరెడ్డికి అభ్యర్థిత్వంఖరారు చేస్తే ప్రతిపక్ష తెలుగుదేశం పారిశ్రామికవేత్త గురజాల జగన్మోహన్‌నాయుడు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. వీరిద్దరికి ప్రత్యక్ష ఎన్నికలు కొత్తకావడంతో విజయం కోసం ఇద్దరూ హోరాహోరీగా పోరాటం సాగి స్తున్నారు. వైకాపాఅభ్యర్థి ఎంసి విజయానందరెడ్డి సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గత నాలుగేళ్ళుగా చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు తాను చేసిన సేవలు, తనకు వైకాపా అభ్యర్థిత్వం ఖరారైన అనంతరం అన్నివర్గాలప్రజల్లోకివిస్తృతంగాచొచ్చుకొనివెళ్ళివారిసమస్యలనుపరిష్కరిస్తుండటం తనను విజయతీరం చేర్చుతుందని వైకాపా అభ్యర్థి విజయానందరెడ్డి భావిస్తు న్నారు. అదేక్రమంలో ప్రస్తుతం చిత్తూరుసిట్టింగ్ ఎమ్మెల్యేగా వున్న ఆరణి శ్రీని వాసులు తనకు టిక్కెట్ కేటాయించకపోవడంతో పార్టీకి రాజీనామా చేసి జనసేన ్టలోకి వెళ్ళడంతో వైకాపాకుబలిజల్లో ఒకవర్గం దూరం వైకాపాకు దూరం అవు తారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మరోవైపు చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఇటుచిత్తూరు మున్సిపల్‌కార్పొరేషన్, అటు చిత్తూరు రూరల్, గుడిపాల మండలాల్లో సైతం వైకాపాకు ప్రజల్లో అంతగా పట్టు వున్న నాయకులు లేని కొరత కన్పిస్తోంది. వైకాపా అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డి ఒక్కరే అన్ని తానై తన విజయం కోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ఇప్పటి వరకు తెర వెనుక వుండి ఎన్నికల మంత్రాంగం నడిపిన ఎంసి విజయానందరెడ్డి ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి అన్ని విధాల ప్రజల్లోకి వెళ్ళడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు తెలుగుదేశం-జనసేన కూటమిఅభ్యర్థిగా బరిలో నిలిచిన గురజాల జగ న్మోహన్‌నాయుడుఅభ్యర్థిత్వం ఖరారైనవెంటనే ఇదివరకు పార్టీలో క్రియాశీలకంగా వుండి పార్టీకి దూరమైన నేతలపై దృష్టి కేంద్రీకరించారు. పార్టీ అభ్యర్థిత్వం కోసం తనతో పోటీ పడిన మాజీ మేయర్ కఠారి హేమలత, కాజూరు బాలాజీ, సిఆర్ రాజన్‌ల మద్దతు సాధించారు. చిత్తూరులో పాతికేళ్ళపాటు రాజకీయాలను శాసించిన మాజీ ఎమ్మెల్యే సికె బాబు తనకు మద్దతు నిలిచేలా చేయగలిగారు. ఈ మేరకు పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పార్టీ అధికారంలోకి వస్తే సముచిత గుర్తింపు ఇస్తామని హామీ ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యే సికె బాబు తెలుగుదేశం అభ్యర్థిగురజాలజగన్మోహన్‌నాయుడుకు మద్దతుగా క్షేత్రస్థాయి రంగంలో దిగారు. మరోమాజీఎమ్మెల్యేఎఎస్‌మనోహర్‌కు సైతంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఫోన్ చేయడంతో ఆయన సైతం అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయుడుకు మద్దతుగా రోడ్డెక్కనున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో ఆయన వర్గం మొత్తం తెలుగుదేశం అభ్యర్థి గురజాలకు మద్దతుగా నిలవనుంది. బలిజసామాజిక వర్గంలోని ఓ వర్గం మాత్రం వైకాపా అభ్యర్థికి మద్దతుగా నిలవడంతో ఈ వర్గానికి చెందిన ఓట్లు చీలిపోయే ప్రమాదముందని పరిశీలకులుఅంచనా వేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే చిత్తూరు రాజకీయంరసవత్తరంగా మారడంతో ఎన్నికల నోటి ఫికేషన్ వస్తే చిత్తూరు రాజకీయం రోజుకో మలుపు తిరిగే అవకాశం కన్పిస్తోంది. ఈ క్రమంలో ఎన్నికల పోలింగ్ రోజు ఎవరెవరు ఎవరెవరికి మద్దతుగా నిలుస్తారో ఆఅభ్యర్థి విజయంసాధించే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఎన్నికల పోలింగ్ కు మరో 50 రోజుల సమయం వుండటంతో అప్పటివరకు చిత్తూరులో ఏం జరుగుతుందో వేచి చూడాల్సి వుంటుంది.

# అధికార నందివాహనంపై ఊరేగిన శివపార్వతులు



కాణిపాకం, మార్చి 9 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగధాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో మహా శివరాత్రి వేడుకల్లో శనివారం ఉదయం శివపార్వతులు అలంకార భూషితులై అధికార నంది వాహనంపై అధిరోహించి భక్తులను అభయ హస్తం అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉత్సవ ఉభయదారులు విజయ్. మూర్తి, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

-బిజెపి రాష్ట్రఅధ్యక్షురాలు పురందేశ్వరి



తిరుపతి, మార్చి 9ప్రభాతవార్త: త్వరలో జరగనున్న ఎన్నికల్లో బిజెపి జెండా తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఎగురవేసేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పిలుపు నిచ్చారు. నెల్లూరులో జరిగే సదస్సుకు హాజర య్యేందుకు శనివారం ఉదయం తిరుపతికి చేరుకున్న ఆమెకు తిరుపతి జిల్లా బిజెపి నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి, మునిసుబ్రమణ్యం, గుండాల గోపీనాథరెడ్డి, చంద్రప్ప, వరప్రసాద్, బాలాజీ, మల్లారపు రవిప్రసాద్, ప్రభాకర్ నాయుడు, హరినాయుడు తదితరులు గజమాలతో స్వాగతం పలికిదుశ్శాలువతో సత్కరించారు.



## సచివాలయ భవనం ప్రారంభించిన మంత్రి



**విజయపురం, మార్చి 9 ప్రభాతవార్త** :మండలంలోని ఆలపాకం, కళియంబాకంలో మంత్రి రోజా శనివారం సచివాలయ భవనం ప్రారంభించారు. కళియంబాకం చెరువు కట్ట పనులకు భూమి పూజ చేసి రైతు భరోసా కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ చేసిన సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకుని వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు హరిబాబునాయుడు,ఆర్బికె ఛైర్మన్‌గుణశేఖర్‌రెడ్డి,సర్పంచ్‌లు విద్యా భాస్కర్‌రెడ్డి, మమత శ్రీరాములురెడ్డి, వైస్‌ఎంపిపి బాలాజీ, ఎంపిటిసి రాజగోపాల్, ఎంపిడిఓ బ్రహ్మయ్య, తహశీల్దారు మల్లిఖార్జునరావు,నాయకులుకుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వనాథరాజు మృతికి భాను నివాళి



**విజయపురం, మార్చి 9 ప్రభాతవార్త** : మండలంలోని జంబాడకు చెందిన జడ్పీటిసి మాజీ సభ్యురాలు సుజాతమ్మ భర్త విశ్వనాథరాజు మృతి చెందారు. శనివారం తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాశ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో వైసిపి నాయకులు, శ్రీహరిపురం ఎంపిటిసి సభ్యుడు డి.లక్ష్మీపతిరాజు, ఎంపి పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు చుక్కా ధనంజయులు యాదవ్, టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌రాజు, బాబుయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సుధాకర్‌రాజు, టిడిపి మండల నాయకులు రవిరాజు, మునిభాస్కర్‌రాజు, చంద్రశేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి

**రేణిగుంట, మార్చి 9 ప్రభాతవార్త:** గాజులమండ్యం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ వద్ద శనివారం కారు ఢీకొని సుమారు 65 సంవత్సరాల గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. కేఎల్ఎం సర్కిల్ నుంచి పుత్తూరు వైపు వెళుతున్న వాహనం వృద్ధుడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు టవల్చుకుని, తెల్ల షర్టు ధరించి ఉన్నాడు. ఇంతకు మించి ఎలాంటి ఆధారాలు లభించలేదని ఎస్ఐ ధర్మారెడ్డి తెలిపారు. మృతుని ఆ చూకి తెలిసిన వారు 9440900728 మొబైల్ నెంబరుకు తెలియజేయాలని ఎస్ఐ కోరారు.

## ఎమ్మెల్యేగా గెలిపించండి : గాలి భానుప్రకాష్

**నగరి రూరల్, మార్చి 9,** ప్రభాతవార్తనగరి ఎమ్మెల్యేగా ఓటేసి తనను గెలిపించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ ప్రజలను కోరారు. శనివారం నగరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నెత్తం కండ్రిగలో ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకువిజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు మహేంద్రబాబు,సుబ్రమణి, గోపి, గోపాలకృష్ణ, జయచంద్రన్, అయ్యప్పన్‌లు పాల్గొన్నారు.

## కమనీయం...కపిలేశ్వరకామాక్షిఅమ్మ కల్యాణం



-ఉదయం పురుషమృగవాహనంపై అభయం

తిరుపతి,మార్చి 9ప్రభాతవార్త:

కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం రాత్రి కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మవారి కల్యాణం అత్యంత వేడుకగా జరిగింది. మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజు స్వామివారి కల్యాణం జరిపించడం పరిపాటి. ఈ ఆనవాయితీతో ఆలయం ఆవరణలో శనివారం రాత్రి ప్రత్యేక పచ్చని పందిళ్లక్రింద ఆలయ అర్చకులు వేదమంత్రాలు పఠిస్తుండగా స్వామిఅమ్మవారి కల్యాణోత్సవం ఘట్టం కన్నులపండువగా నిర్వహించారు. మహాదేవుడు ముల్లోకాలకు అధిపతి. సాక్షాత్తు స్వామివారి కల్యాణం కమనీయంగా జరిగింది.

టిటిడి ఆలయ అధికారులు ,గృహస్థభక్తులు పాల్గొన్నారు.

***-ఉదయం పురుషమృగవాహనంపై అభయం:*** శనివారం ఉదయం సోమస్కంధమూర్తి పురుషమృగవాహనంపై శైవభక్తులకు దర్శనమిచ్చారు. ఓంనమ:శ్శివాయ నామస్మరణతో ఆలయం మారోమోగింది. ఈ వాహనసేవల్లో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఈఓ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, ఆలయ అర్చకులు ,ఆలయ ఇన్‌స్పెక్టర్‌లు రవికుమార్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు. నేటితో కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలు ముగుస్తున్నాయి.

## 'సిద్ధం' సభను విజయవంతం చేద్దాం రండి

### -పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన తుడ చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతిరూరల్, మార్చి09 ప్రభాతవార్త:



నేడు అద్దంకిలో జరిగే 'సిద్ధం' సభకు ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని తుడ చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మంగళం, తిరుచానూరు, ముండ్లపూడి,పద్మావతీపురం, వేదాంతపురం, తుమ్మల గుంట కేంద్రాలుగా తిరుపతిరూరల్ మండల పరిధిలోని పంచాయతీ పార్టీ శ్రేణులతో మోహిత్‌రెడ్డి సమావేశమైయ్యారు. ఆదివారం సాయంత్రం బాపట్ల జిల్లా అద్దంకి మేదరమెట్లలో జరిగే 'సిద్ధం' సన్నద్ధతపై దిశా నిర్దేశం చేసారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి విడుదల మాధవరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డివిజన్ అధ్యక్షులు, కన్వీనర్స్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక నగరంలో హరినామసంకీర్తన

**తిరుపతి,మార్చి 9 ప్రభాతవార్త:** ఆధ్యాత్మికక్షేత్రం తిరుపతి నగరంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు శనివారం సాయంత్రం వేడుకగా గోవిందనామసంకీర్తన చేసి నగరవాసుల్లో భక్తిభావాన్ని చాటారు. రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొండే చెంగారెడ్డి, విద్వాన్ కస్తూ పద్మనాభం, కెఎన్ రాజా, రెడ్డప్ప, తిరుపాలాచారి, ధనుంజయరెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, ఆటో పద్మనాభం, సాగర్‌రెడ్డి, గంజి, కసవనూరు వాసు తదితరులు పాల్గొని నుదుటిన తిరునామం ధరించి గోవింద నామాలతో నగరంలో ఊరేగింపుగా భజనలు చేశారు.

## వెంకన్న సేవలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:



శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం దర్శనం చేసుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనా యకులమండపంలోవేదపండితులువేదాశీర్వచనంచేశారు. టిటిడి ఆలయఅధికారులుస్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## త్వరలో బలిజ వివాహ పరిచయకార్యక్రమం

-బీప్ జిల్లా అధ్యక్షుడు నీలంనరేంద్రనాథ్

తిరుపతి,మార్చి 9 ప్రభాతవార్త:

బలిజ ఉద్యోగులను బీసీలో చేర్చి బీసీను బలోపేతం చేస్తామని,త్వరలో బలిజ వివాహ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బీస్ జిల్లా అధ్యక్షుడు నీలం నరేంద్రనాథ్, .జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల అశోక్‌కుమార్ తెలిపారు. బలిజ ఉద్యోగుల పరస్పర సహకారమే మా ప్రధానలక్ష్యమని ,కుల మతాలతో సం బంధం అందరికీ సహకరిస్తామని తెలిపారు. బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆధ్వర్యంలో బలిజ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో బీస్ ఉపాధ్యక్షుడు బి.ప్రభురెడ్డి, పూలసురేష్, పసుపులేటి రవికు మార్, చంద్రశేఖర్, పుల్లబాలాజీ, పగడాల మురళీకృష్ణ, సి.ప్రసాద్, తోట మధుసూదన్, జయప్రకాష్, విశ్రాంత తాశీల్దార్ జయచంద్ర,వెంకటాద్రి, కిశోర్ పాల్గొన్నారు.

## దర్శనాల ద్వారా లాబీయింగ్ బిజేపి భానుపై వైసిపి నాయకుల ఆరోపణల

తిరుపతి హెల్త్, మార్చి 9, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీనాయకులు భానుప్రకాష్ రెడ్డి టిటిడిని వైకాపా కార్యాల యంగా మార్చారని ఆరోపణలు చేయడాన్ని వైసిపి నాయకులు వాసు యాదవ్, పసుపులేటి సురేష్ తదితరులు ఖండించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియా ముందు వారు మాట్లాడుతూ బిజెపి నేతలు వస్తే లాబీయింగ్ చేస్తూ టిక్కెట్ కూడా లేకుండావారితో నేరుగా విఐపి దర్శనాలు చేసుకోవడం భానుకు అలవాట యిందన్నారు. ఏ ఒక్క రోజైనా సర్వదర్శనానికి వెళ్ళావా అంటూ భానును ఈ సందర్భంగా వీరు ప్రశ్నించారు. టిటిడి యాజమాన్యం వైకాపా వారికి రెడ్ కార్పెట్ వేస్తున్నదని భాను విమర్శలు చేయడం మానుకోవాలన్నారు.

## వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

**.తొట్టంబేడు, మార్చి 9 ప్రభాతవార్త** దేశ చరిత్రలోనే మహిళల సంక్షేమానికి పెట్టపీట వేసిన ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అని ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్ నాలుగో విడత ఆసరా కార్యక్రమంలో రూ.5కోట్ల01 లక్ష93వేల750లు చెక్కును మహిళలకు అందించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిధులుగా వైకాపా సీనియర్ నాయకులు ఎంపిపి ఉన్నంనిర్మల, ఉన్నంవాసుదేవనాయుడు, తొట్టంబేడు సర్పంచ్ సుబ్బయ్య తదితరులు విచ్చేశారు. కార్యక్రమానికి ఎంపిడిఓ ప్రవీణ్‌ఐజాక్ అధ్యక్షత వహించారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ నాడు చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి మహిళలందరినీ మోసం చేశారని కానీ నేడు జగనన్న మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నేడు నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా నిధులు విడుదల చేశారన్నారు. ఇందులు భాగంగా మండలానికి మహిళలకు రూ.5.01కోట్లు నిధులు వారి ఖాతాల్లో జగనన్న జమచేశారన్నారు. గత పాలకులు ఎన్నికలు అయిపోగానే హైదరాబాదుకి లేదా మరి ఏదో ప్రాంతానికి వెళ్ళి ఉండేవారని కానీ నేడు ఇంట్లో మనిషిలా తానుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం మహిళలకు చెక్కును పంపిణీచేయడంతో పాటు జగనన్న చిత్రపటానికి మహిళలచే పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైఎస్‌ఎంపిపి మల్లికమ్మ, భాస్కర్‌రెడ్డి, గరటారెడ్డి, చంద్రయ్యనఆయుడు, పిఎసిఎస్ మణిబాబునాయుడు, గురుస్వామినాయుడు, చింతారాజేంద్ర,శ్రీరాములురెడ్డి, సుబ్రమణ్యం, అల్లెయ్య, నెలవల ప్రసాద్, మరియు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మండల నాయకులతో పాటు ఎపిఎం మునెయ్య, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ మధుసూధన్, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్, జూనియర్ అసిస్టెంట్ మునిరత్నం, కంప్యూటర్ ఆపరేటర్ చిరంజీవి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## వేలవేడులో సిపాయి భరోసా



శ్రీకాళహస్తిరూరల్,మార్చి 9 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలం వేలవేడు గ్రామంలో శనివారం ఓ కుటుంబానికి రష్ ఆసుపత్రి అధినేత,ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం సిపాయి భరోసా ను అందించారు.గత ఏడాదిగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం నియోజకవర్గంలోని పలు వర్గాలకు తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ఎవరైనా కుటుంబ పెద్ద మృతి చెందితే ఆ కుటుంబాన్ని ఆదుకొనుటకు నేనున్నానని ఆదుకుంటున్నారు. ఈనేపథ్యంలో వేలవేడుకు చెందిన ఎం.వెంకట్రామరెడ్డి మృతి చెందారు. ఆ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు.ఓదార్చారు.మీ కుటుంబానికి ఏది అవసరమైనా ఆదుకుంటానని తనతో సంప్రదించాలని కోరారు. రాష్ట్రంలో జగనన్న, శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటానికి మధన్న ఎంతో కృషి చేస్తున్నారు.వారికి మనమ ందరం అండగా ఉండాలని డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం కోరారు.ఆయన వెంకట్రామరెడ్డి కుటుంబానికి 42 రకాల నిత్యావసర సరకులను అందించారు.డాక్టర్ తో పాటు డాక్టర్ వెంకటాద్రి, డాక్టర్ దాము, వై.మూర్తి, ఫాస్టర్ దేవి ప్రసాద్, ధర్మయ్య, రంగారెడ్డి, వెంకటేష్,ఎస్ వెంకటరెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, జి.బ్రహ్మయ్యలు పాల్గొన్నారు.తెలుగుదేశం నుంచి టి.భాస్కర్‌రెడ్డి సారధ్యంలో భారీ సంఖ్యలో చేరారు.

## అంగరంగ వైభవంగా తొండమాన్‌పురం లో బ్రహ్మోత్సవాలు



**శ్రీకాళహస్తి రూరల్,మార్చి 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. టిటిడి సారధ్యంలో నిర్వహిస్తున్న ఈ ఆలయ అభివృద్దికి ఇతోధిక సహాయం అందిస్తున్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఇక్కడ ఆలయాభివృద్ధితో పాటు కళ్యాణ మండపాన్ని నిర్మించారు. ఆలయాన్ని నేటిటి భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పరుస్తున్నారు.ఈ నేపద్యంలో ప్రస్తుతం వార్షిక బ్రహ్మత్సవాలకు శ్రీకారం చుట్టారు. శనివారం ఉదయం ఆలయ ఆవరణలో స్థానిక ఆచారాలకు అనుగుణంగా పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.డెప్యూటీ ఇఒ దేవేంద్రబాబు,టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి ఆలయార్చకులు రమణస్వామి, గోపి స్వామి, కృష్ణస్వామి,బాబూ స్వామిల పర్యవేక్షణలో ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు.ఇక ప్రతి రోజూ స్వామి అమ్మవార్ల ఉత్సవాలను గ్రామస్థులు తిలకించనున్నారు.

## రథోత్సవంలో భక్తులకు అన్నదానాలు, మజ్జిగ పంపిణీ

తొట్టంబేడు, మార్చి 9 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం సందర్భంగా పట్టణంలోని నాలుగుమాడావీధుల్లోను, ముత్యాలమ్మగుడివీధి, జయమారామారావువీధిలోను అన్నదానాలు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు విరివిగా సాగాయి. ఈనేపధ్యంలో తేరువీధిలో లక్ష్మిమెటల్స్ ఆధ్వర్యంలో అన్నదానం, బజారువీధిలో జూలుగంటి గోపి ఆధ్వర్యంలో అన్నదానం, ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం మజ్జిగ పంపిణీ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నెహ్రూవీధిలో అన్నదానం,కుమార్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో మజ్జిగపంపిణీ, నవయుక్‌సేవామండల్ ఆధ్వర్యంలో భక్తులకు చల్లని రస్నాలు, యంగ్ ఎంప్లాయిస్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులు పెండ్లిమండపం వద్ద మజ్జిగపంపిణీ, నెహ్రూవీధిలో పలువురు మజ్జిగ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. దీరుమొబైల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక నగరివీధిలోనే ఉన్న రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దాతలు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

## ఆకట్టుకుంటున్న స్వామిఅమ్మవార్ల అలంకారాలు

-పరవశిస్తున్న భక్తజనం



శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పురవీధుల్లో బంగారు నగలతో దర్శనమిచ్చే స్వామిఅమ్మవార్ల అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఆలయంలోని అలంకార మండపంలో అలంకార గురుకుల్స్ రాజేష్‌గురుకుల్, సూరి గురుకుల్‌లు స్వామిఅమ్మవార్లను చక్కగా ముస్తాబుచేసి సర్వాంగ సుందరంగా అలంకరించడం గమనించదగ్గ విషయం. పురవీధుల్లో గ్రామోత్సవాల్లో స్వామిఅమ్మవార్ల బంగారు నగలతో దర్శనమివ్వడంతో భక్తులు తన్మయత్వం చెందారు. కాగా రథోత్సవం సందర్భంగా స్వామిఅమ్మవార్ల పూజలల్లో ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డితో పాటు ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, ఉభయదాతలు గాజులసత్యనారాయణ దంపతులు హజరైనారు. ఆలయ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన తర్వాత స్వామివారిని రథంపై, అమ్మవారిని రథంపై ఆశీనుల్ని చేశారు. అనంతరం రథోత్సవం అంగరంగవైభంగా సాగింది

## రథోత్సవం రోజున ఆలయానికి తగ్గని రద్దీ

-35వేలమందికి పైగా దర్శనం



శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయం లో శనివారం రథోత్సవం సందర్భంగా రద్దీ తగ్గలేదు. గత కొన్ని వారాలుగా రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలకు ఆదరణ పెరిగింది. శనివారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు సుమారు 3,190 రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. ఇటు అర్చనలు 81, శీఘ్రదర్శనం 746మంది, ప్రత్యేకదర్శనం 2184. ప్రసాదాలు జిలేబి, చిన్నలడ్డు, వడ,పులిహోర, పెద్దలడ్డులు కలిపి 35,872 విక్రయించారు. కాగా 210మంది కేశఖండన చేయించుకున్నారు. అర్చనలు, రాహుకేతు పూజలు, ప్రసాదాలు, దర్శనాలు, కేశఖండన ద్వారా మొత్తం రూ.32,67,540లక్షలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

## కల్యాణ వెంకన్న సేవలో జస్టిస్ మల్లికార్జునరావు



**చంద్రగిరి, మార్చి 9 ప్రభాతవార్త:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణవెంకటేశ్వర స్వామి వారిని శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి టి.మల్లికార్జున రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం. గోపినాథ్, సూపరింటెండెంట్ నర్రా మునిచెంగల్రాయులు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్ ఆలయ మర్యాదలతో స్వామి వారి దర్శన ఏర్పాట్లను చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఏర్పేడు, మార్చి9, ప్రభాతవార్త;** మండలంలోని నాగంపల్లి పంచాయతీ పరిధిలో వెలసిని ఎస్ఓయస్ చిల్డ్రన్స్ విలేజ్ కుటుంబ బలో పేతం వారి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శ్రీమతి స్వాతి డైరెక్టర్, ధాత్రి ఫౌడేషన్ శ్రీమతి మునిలక్ష్మి విమెన్ కౌన్సిలర్, యస్ఐఆర్డీయస్ సంస్థ డైరెక్టర్ శేఖర్, ఎస్ఓయస్ చిల్డ్రన్స్ విలేజ్ డైరెక్టర్ పరేష్ పాల్గొన్నారు.ఈకార్యక్రమానికిఎస్ఓయస్ చిల్డ్రన్స్ సంస్థ కోఆర్డినేటర్ సత్య నారాయణ,జీనత్, మునిరత్నం,మహిళా అధ్యక్షురాలు మునెమ్మ,యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షుడు మునిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఏర్పేడు, మార్చి9, ప్రభాతవార్త;** ఒగుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన ఏర్పేడులో శనివారం జరిగింది. ఈ ప్రమాదంలోరామిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు తిరుపతికి తరలించనట్లు స్థానికులు తెలిపారు. కృష్ణం పల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి కొంత కాలంగా ఏర్పేడులో హోటల్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఈవిషయమై ఏర్పేడు పోలీసులను అడుగగా ఈవిషయమై మాకు ఫిర్యాదు లేదని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీని ఆదరించండి



**ఏర్పేడు, మార్చి9, ప్రభాతవార్త;** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని శ్రీకాళహస్తి టిడిపి ఇన్‌ చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డిప్రజలకు విజ్ఞప్తిచేశారు. శనివారం కోబాక,కొత్తవీరాపురం గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసిఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి,మండల అధ్య క్షులు నైనారుపొన్నారావు,సీనియర్‌నాయకులు ధనంజయులనాయుడు, శివ శంకర్‌రెడ్డి,నాగరాజు నాయుడు,నాగేశ్వర్‌రావు, శివాజి,గోపితదితరులుపాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**ఏర్పేడు, మార్చి9, ప్రభాతవార్త;** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అకాంక్ష స్వచ్ఛంధ సంస్థ కార్యదర్శి డాక్టర్ రవిబాబు పేర్కొన్నారు. మండలంలోని కోబాక పంచాయతీ పరిధిలోని లక్ష్మివెంకటాపురం, గిరిజన కాలనీల్లో శనివారం అకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, తిరుపతి శ్రీవెంకటేశ్వరా విశ్వవిద్యాలయంలోని మానవహక్కులు, మరియు సామాజికఅభివృద్ధి విభాగంఆధ్వర్యంలో బాల్యవివాహాలపైన అవగాహన సదస్సు నిర్వహించారు.డాక్టర్ కోదండరామిరెడ్డి, వాలంటీర్ మస్తాన్, మమత, గ్రామస్థు లు పాల్గొన్నారు.

## వైభవంగా పరశురామేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ

ఐదు వాహనాలపై దేవ దేవేరులు ఊరేగింపు

**ఏర్పేడు, మార్చి9, ప్రభాతవార్త;** మండలంలోని గుడిమల్లంలో వెలసినపురాతన దేవాలయమైన పరశురామేశ్వ రాలయ శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గుడిమల్లం గ్రామం నుంచి ఐదు వాహనాల్లో స్వామి అమ్మవారిని బాజా బజంత్రీలు, మంగళవా యిద్యాల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఆలయ చైర్మెన్ నరసింహుల్ యాదవ్, ఈవోరామచంద్రారెడ్డి, మండల వైసిపి ఇన్‌చార్జి గున్నేరి కిషోర్ కుమా ర్‌రెడ్డి, విశేష సంఖ్యలో భక్తులుపాల్గొని గిరిద్రక్షణలో ఉదయం 6గంటలకు ప్రారంభమై మిట్టమీద కండ్రిగ, పెనుమల్లం, పెనగడం,పాపానాయుడుపేట, మర్రిమంద, విక్రుతమాల,గోవిందవరం, మునగలపాళ్యం, ఎండీ పుత్తూరు, రాజులకండ్రిగ, పాయిల్ సెంటర్, కుక్కల గుంట,చెల్లూరు, గండ్లకండ్రిగ గ్రామాల మీదుగా సుమారు 18కిమీదూరం గిరిప్రదక్షణ కొనసాగింది.

# తిరుపతి డివిజన్

## కమనీయం కైలాసనాథుని కల్యాణ వేడుకలు

నారాయణవనం, మార్చి 9 ప్రభాతవార్త : అరణ్యంకండ్రిగ పంచాయతీ కైలాసకోనలో వెలసినకామాక్షాంభిగ సమేత కైలా సనాధుని మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా రెండవ రోజు శనివారం ఉదయం 11గంటలకు ఘనంగా కళ్యాణోత్సవం నిర్వహించారు.కోన ఛైర్మన్ ఇ.సుబ్రమ ణ్యయాదవ్, మాజీ ఛైర్మన్‌బత్తల భాస్కర్‌యాదవ్, కమిటీ సభ్యులుపట్టువస్త్రాలుఅందించారు. ఈ కార్యక్రమంలో ఇఓ కృష్ణానాయక్, సర్పంచ్ రత్న, ఉపసర్పంచ్ మురళి, కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కైలాసనాథుని పరకామణి హుండీ ఆదాయం లెక్కింపు** కైలాసనాధకోనలో వెలసిన కామాక్షాంబిగా సమేత కైలాసనాధుని హుండీ లెక్కింపు శనివారంఆలయంలో జరిగింది.ఈ హుండీ లెక్కింపు మహాశివరాత్రితో కలిపి 1,77,489 ఆదాయం వచ్చినట్టు ఆలయ ఛైర్మన్ ఇ సుబ్రమణ్యంయాదవ్, ఇఓ ఎం.కృష్ణానాయక్‌లుతెలిపారు. మాజీఛైర్మన్‌బత్తల భాస్కర్‌యాదవ్, సర్పంచ్ రత్న, ఉపసర్పంచ్ మురళి, పాలకమండలి సభ్యులందరు పాల్గొన్నారు.

## కళ్యాణ వేంకటేశ్వరునికి ఘనంగా ఊంజల్‌సేవ

నారాయణవనం, మార్చి 9 ప్రభాతవార్త :

నారాయణవనం కల్యాణవెంకటేశ్వరునిఆలయం శనివారం భక్తులతో కిటకిటలా డింది. అంతకుముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొ లిపి,నిత్యకైంకర్య పూజాకార్యక్రమాలఅనంతరం అభిషేకించారు.అనంతరం అమ్మ వారినివివిధరకాలపుష్పాలతోసుమనోహరంగాఅలంకరించిభక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రంతిరుచ్చివాహనంపైఅధిరోహించి ఊరేగించారు. అనంతరం ఊంజ ల్‌సేవ నిర్వహించారు.ఆలయపర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ భరత్,శనై, సిబ్బందికైలాసం, సాంబయ్య,మోహన్,మూర్తి, అర్చకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ కోసం టిడిపిని గెలిపిద్దాం : హెలెన్ హేమలత



**నారాయణవనం, మార్చి 9 ప్రభాతవార్త** : స్థానిక ఎగువ గాండ్ల వీధిలో శనివారం సాయంత్రం తెలుగుదేశం సూపర్ సిక్స్ కార్యక్రమంను మండలటిడిపి అధ్యక్షులు పి గిరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యవేడు టిడిపి ఇంచార్జీ డాక్టర్ హెలెన్ హేమలత, మాజీ ఎమ్మెల్యే హెచ్ హేమలతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోందని, దీనిని అంతం చేయడానికి టిడిపిని గెలిపించాలన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు టి షణ్ముగం, కెఎస్‌రవి, కె వాసుదేవన్, కూల్‌డ్రింక్స్ రమేష్‌శెట్టి,గాండ్ల ఆరుముగంశెట్టి, శరవణరెడ్డి, మురు గేశరెడ్డి, లత, మణిరెడ్డి, నాయకులు,పాల్గొన్నారు.

## సింగిరికోన కోనేరు దిగి రెండేళ్ల చిన్నారి మృతి..!

**నారాయణవనం, మార్చి 9 ప్రభాతవార్త** : వెంకటకృష్ణాపాలెం పంచాయతీ నాగిలేరు అటవీప్రాంతంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నరసింహస్వామి కోనేరులో అరణ్యకండ్రిగ పంచాయతీ ఈశ్వర యానాదికాలనీకి చెందిన ద్రాక్షయణి సాయికుమార్ దంపతుల కుమార్తె జ్ఞానూంద్ర (2) దిగి మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. తల్లితండ్రులతో కలిసి సింగిరికోనకు వచ్చిన చిన్నారి తల్లితండ్రులు కోనేరులో దిగి స్నానం చేస్తున్న సమయంలో వారికితెలియకుండా కోనేరు పక్కనేనిలబడి వున్న చిన్నారి పుష్కరిణిలో దిగింది. ఇది గమనించకపోవడంతో తల్లతండ్రులు చిన్నారి కోసం వెతికారు. చివరకు కోనేరు లో చిన్నారికొనఊపిరితోవుండగా,పుత్తూరుప్రభుత్వాస్పత్రికి తీసుకెళుతుండుగా మార్గమధ్యలో మృతి చెందింది.



## నారాయణవనం ఎస్ఐగా లక్ష్మీనారాయణ

**నారాయణవనం, మార్చి 9 ప్రభాతవార్త** : నారాయణవనం ఎస్ఐగాడి.లక్ష్మీనారాయణ శనివారంఉదయం విధుల్లో చేరారు. ఇక్కడ పని చేస్తున్న ఎం పరమేష్‌నాయక్ తిరుపతి ఎస్‌బికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలోతిరుపతిఎస్‌బిలో పనిచేస్తున్నడి.లక్ష్మీనారాయణబదిలీపై వచ్చారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నగరి రూరల్, మార్చి 9, ప్రభాతవార్త**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రీజినల్ మేనేజర్ రాంప్రసాద్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నగరి బ్రాంచ్ మేనేజర్ ఎస్. యువరాజ్, చెన్నైకి చెందిన ప్రముఖ వైద్య కళాశాల, వైద్యశాల వారి బృందం వైద్యులతోఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరంలో దాదాపు 500 మంది స్థానికులు లబ్ధి పొందారు. ముందుగా నగరి టవర్‌క్లాక్ నుంచి శిబిరం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ శిబిరానికి సేవలం దించినచెన్నై,శ్రీపెరంబత్తూర్,రాజ్యలక్ష్మి,వైద్యకళాశాల,వైద్యులు పాల్గొన్నారు.

## ఆది దంపతుల కల్యాణం కమనీయం

రేణిగుంట, మార్చి 9 ప్రభాతవార్త:

ఆది దంపతులైన శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణం శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకునిగాజులమండ్యం శ్రీ కామాక్షి సమేత మూల స్థానేశ్వర ఆలయ కల్యాణ మండపంలో వైభవంగా జరిగింది.కల్యాణం అనంతరం శ్రీ పార్వతీ పరమేశ్వరుల పెళ్లి తలంబ్రాలను అక్షింతలుగా భక్తులకు పంపిణీ చేశారు. ముత్తెదువులకు బొందుదారాలు, గాజులు అమ్మవారి కానుకగా ఇచ్చారు. పెళ్లి భోజనాన్ని ఆలయనిర్వాహకులు జువ్వల ధనంజయరెడ్డి, జువ్వల దయా కర్‌రెడ్డి, ముచ్చేలి జగదీశ్వర్‌రెడ్డి తదితరులుఅందించారు. సాయంత్రం శ్రీ శివ పార్వతులు నంది వాహనంపై ఊరేగుతూ భక్తులనుకటాక్షించారు.శ్రీ మూలస్థా నేశ్వర లింగస్వరూపానికి అర్ధరాత్రి లింగోద్భవం అనంతరం అభిషేకాలు చేశారు. శనివారం అభిషేకాలు, పూజలఅనంతరం ధ్వజావరోహణంతో కార్యక్రమాలు ముగిశాయి.

## మహిళలు అన్ని రంగాల్లో అగ్రగాములు

**రేణిగుంట, మార్చి 9 ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని రైల్వేపెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ అసన్ అన్నారు. రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురువక్తలు మాట్లాడుతూ మహిళలు లుని సమాజాన్ని ఊహింకోలేమన్నారు. పలువురు ఉద్యోగ విరమణ చేసిన మహిళలను సత్కరించి వారికి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో రేణిగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేషం, ఆషా రాజు, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ బ్రాంచి కార్యదర్శి జయంతకుమార్, రాజేంద్రన్, షణ్ముఖం, ఖాసిం, సుధాకర్‌బాబు, అప్పరెడ్డి, రామూర్తి, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



## మిరియాల బాబా ఉరుసు మహోత్సవం



**రేణిగుంట, మార్చి 9 ప్రభాతవార్త:** స్థానిక బుగ్గవీధిలోని మిర్యాల బాబా ఆశ్రమంలో శనివారం మిరియాలు బాబా(దస్తగిరి స్వామి) 65వ ఉరుసు, హజరత్ హయత్ ఆలీషా ఖాదరి 15వ గంధమహోత్సవాలు ఘనంగానిర్వహించారు. శనివారం ఉదయం నుంచి దర్గాలు ప్రత్యేక ప్రార్థనలు,ఫకీరులతో భక్తిగీతాలుఆలాపన జరిగాయి. ఫితాధిపతి, ఆశ్రమ నిర్వాహకుడు జుబేర్ హయత్ ఖాదిరి ఆయన సోదరులు దర్గాను ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సాయంత్రం చిన్నపిల్లలతో మతసామరస్యంపై ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. రాత్రి 10 గంటలకుమహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్‌కు చెందిన ఖవ్వాలి కళాకారులు ఆల పించిన ఖవ్వాలిపోటాపోటీగా సాగాయి.

## వైసీపీ నుంచి టీడీపీలోకి యువత

**వడమాలపేట, మార్చి 9 ప్రభాతవార్త:** వడమాలపేటలోని యువత వైసీపీని వీడి శనివారం నగరి నియోజకవర్గ టీడీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. వీరిని సాదరంగా ఆహ్వానించి కండువ కప్పి టీడీపీని గెలిపించడానికి కృషి చేయా లని కోరారు. పార్టీలో చేరిన వారు రెహ్మాన్(పాండు), బాబులాల్, యాకుబ్ బాషా, హబీబ్, యుగాలు, నజీర్, సునీల్, శివయ్య, హరీష్, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జానీబాషా, చాన్‌బాషా, అమీర్ బాషా, చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధులు చినబాబు, ధనంజయలునాయుడు, వెంకటయ్య, శివరాయల్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు



**చంద్రగిరి, మార్చి 9 ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడుచంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో యువతకు మెరుగైన భవిష్యత్ లభించగలదని టిడిపి యువజన నాయకుడు పులివర్తి వినీల్ అన్నారు. కల్‌రోడ్ పల్లి పంచాయతీలో శనివారం మీ ఇంటి వద్దకు మీపులివర్తి నాని, బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్ర మణ్యం నాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

-వృద్ధురాలికి వీల్ చైర్ వితరణ కాశిపెంట్ల పంచాయతీ, మొరవపల్లి హరిజన వాడకు చెందిన చిట్టెమ్మకు శనివారం పులివర్తి వినీల్ వీల్ చైర్మన్ వితరణ చేశారు.

## శేష వాహనంపై వెంకటేశ్వరస్వామి దర్శనం

**శ్రీకాళహస్తిరూరల్,మార్చి 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలం తొండమనాడు గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా సాయంత్రం శేష వాహన సేవను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తొండమాన్‌పురం గ్రామానికి చెందిన ప్రజలు స్వామి అమ్మవార్లను దర్శించుకోవటం ఆనవాయితి. ఉత్సవాలనుటెంపుల్ ఇన్స్పెక్టర్ రవి సారధ్యంలో అర్చకులు పాల్గొన్నారు. నాలుగుమాడావీధుల్లో ఉత్సవం సాగింది.




## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో నేడు

**8వ రోజు 10.03.2024 స్కంధరాత్రి**
**శ్రీస్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవం**

మాఘ బహుళ అమావాస్య ఆదివారం ఉదయం 9గం.లకు అధికార నంది-కామధేనువు వాహనసేవ
ఉభయదాతలు : కీ.శే.కొత్వాల్ చెంగల్రాయలు గారి జ్ఞాపకార్థం కీ.శే.పసుపులేటి రాజగోపాల్ వారి కుమారులు, శ్రీకాళహస్తి, (శాశ్వత ఉభయము 2025 సంవత్సరం వరకు)
రాత్రిః-9గం.లకు గజ-సింహవాహనసేవ
ఉభయదాతలు : 1.శ్రీకైకాల వారి సంఘం, చెంబేడు మరియు 14 గ్రామాలు, శ్రీకాళహస్తి,(స్వామివారి తరపున) 2.సెంగుందర్ కుల వెళ్ళుత్తూరు మరబినర్ సంఘం, తిరుత్తణి తాలూకా, తిరువళ్ళూరు జిల్లా(అమ్మవారి తరపున) 3.శ్రీ జి.యతిరాజులు, డోనెం.427. శివాలయం వీధి, వెంకటగిరి,శ్రీవార్లు దేవాలయమునకు తిరిగావచ్చు సందర్భంగా ఏనుగు మండపం వద్ద వేంచేయుట (శాశ్వత ఉభయమ 2024 సంవత్సరం వరకు)

# అన్నీ..వారే అయ్యి...వారెవ్వా అనిపించుకుని...!

## ఉత్సవ ఏర్పాట్లలో ఫలించిన ఎమ్మెల్యే,ఛైర్మన్‌ల కృషి

(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)



ఆ ఇద్దరి జోడి సూపర్. ఇది జనం మాట. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వ హించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల పండగ ఓ యాగం లాంటిది.ప్రతి ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోవాల్లో బాగంగా శివరాత్రి పర్వదినాన రథోత్స వం, లింగోద్భవ అభిషేకం సందర్భంగా ఏదో ఒక ఇబ్బంది ఏర్పడేది.అయితే ఈ ఉత్స వాలు పూర్తి అయితే సగం శివరాత్రి పూర్తి అయినట్లు. ఈ ఉత్స వాలకు ఇక్కడి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రేయింబవళ్ళు కంటిమీద కునుకు లేకుండా శ్రమించారు.అధికారుల చేత పనులు చేయింటంలో వారి కృషి ఫలించిందని చెప్పవచ్చు. ఎవరు ఏమనుకున్నా ఖాతరు చేయక వారు రెండు ఆలయంలో విధులు నిర్వహించారు. అయితే ఇద్దరు ఘటికులు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి యువకుడు ఆయన నియోజకవర్గంలో అభివృద్ది పనులతో పాటు ప్రభుత్వ కార్యాక్రమాల్లో పాల్గొంటూ జనాన్ని ఆకర్షించుకుంటూ ధార్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మహాశివరాత్రిని గతంలో కన్నా భిన్నంగా విన్నూత్నంగా నిర్వహించుటకు రేయింబవళ్ళు శ్రమించారు. ఇఓ వి.యస్.నాగేశ్వరరావు శివరాత్రి నిర్వహణకు సంబంధించి ఆయన ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టారు. గతం పనులకు ఇబ్బంది పడకుడా కొత్తదనాన్ని ఆపాదించుటకు చర్యలు తీసుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు ఇబ్బంది కల్గకుండా ఉండాలని ఇరువురు రాత్రి 3గంటల నుంచే ఆలయం వద్ద తిష్టవేశారు.ముందు ఆంక్షలు విధించినా ఆచరణలో 'అందరికి సుదర్శనం' అవకాశం కల్పించారు. స్వామి గర్భగుడి వద్ద శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ తిష్ట వేసి వివాదాలు, విమర్శలకుఅవకాశం లేకుండాచేశారు. ఇక రథోత్స వం సందర్భంగా వారి చొరవ పట్టుదల జనంను అమితంగా ఆకర్షించింది. ఇక ప్రధాన ఉత్స వాలకు కళాబృందాల్ని ఏర్పాటు చేసిన తీరు అమితంగా ఆకట్టుకుంది. దాంతో శహభాష్ జోడి అని ప్రసంశలందుకున్నారు.

### నేడు టిటిడిచే పట్టు వస్త్రాల బహూకరణ

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో వివిధ దేవస్థానాలకు సంబంధించి పట్టు వస్త్రాలను అందించే మంచి సంప్రదాయం అమలు జరుగుతుంది.గతంలో టిటిడి చే పట్టు వస్త్రాలను అందించే వారు.ఈ నేపథ్యంలో టిటిడి నుంచి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి అందించనున్నారు. సోమవారం ఉదయం కాణిపాకం నుంచి పట్టువస్త్రాలను ధర్మకర్తల మండలి ఇఓ అందించ నున్నారు. కాగా విజయవాడ దుర్గామల్లేశ్వరాలయం నుంచి ఇఓ రామారావు సారథ్యంలో పట్టు వస్త్రాలను అందించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ధూర్జటి కళా ప్రాంగణంలో నేడు

**శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం**

ఉ.8గం.నుంచి- మలిపెద్దు బాలక్రిష్ట, శ్రీకాళహస్తి వారిచే భక్తిరంజని
ఉ.9గం.నుంచి-కె.ప్రమీల, రాయచోటి వారిచే హరికథాగానం
ఉ.10గం.నుంచి- కళామంజరి, ఉద్దంటి ఉజ్వలసాయి, విజయవాడ వారిచే నృత్య ప్రదర్శన
ఉ.10.30గం.నుంచి- శశికుమార్, శ్రీకాళహస్తి వారిచే భక్తిరంజని
ఉ.11గంటల నుంచి- జివి.అనంతలక్ష్మి, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
ఉ.11.30గం.నుంచి- వి.పూజిత, శ్రీకాళహస్తి వారిచే నృత్యప్రదర్శన
మ.12గం.నుంచి- కె.చాతుర్య, తిరుపతి వారిచే నృత్య ప్రదర్శన
మ.12.30గం.నుంచి-రీతిక, చెన్నై వారిచే నృత్య ప్రదర్శన
మ.1గం.నుంచి-త్రినేత్ర డ్యాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ, ఎ.నరేష్ వారిచే నృత్య ప్రదర్శన
మ.1.30గం.నుంచి-రాయదుర్గం లాస్య, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
మ.2గం.నుంచి- పి.మహాలక్ష్మి, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
మ.2.30గం.నుంచి- బొజ్జలభవ్యసాహితీ, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
మ.3గం.నుంచి- విఘ్న వినాయక సంగీత అకాడమీ, శ్రీకాళహస్తి వి.మేదశ్వి వారిచే భక్తిరంజని
మ.3.30గ.ంనుంచి-జె.అక్షయచరిత, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
సా.4గం.నుంచి-శ్రీమతి హారతి, గోపాలాచార్య జోషి వారిచే నృత్య ప్రదర్శన
సా.5గం.నుంచి- వి.వర్షారెడ్డి, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
సా.5.30గం.నుంచి- స్వరలహరి కల్చరల్ అకాడమీ, మహబూబ్ నగర్ పల్లెర్ల రామ్మోహనరావు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర ధూర్జటి శతక వైభవం
సా.6.30గం.నుంచి నాట్యక్రియ అకాడమీ, భవాని విజయ్, హైదరాబాదు వారిచే నృత్య ప్రదర్శన
రా.7.30గం.నుంచి- సహస్రఫణి బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ వారిచే శివపార్వతుల కళ్యాణ ఘట్టం ప్రవచనం మరియు శివపార్వతుల కళ్యాణ వ్యాఖ్యాత
రా.9గం.నుంచి- శ్రీ అంజి హైదరాబాదు వారిచే కథక్ నృత్య రూపకం
రా.10గం.నుంచి నర్తన డ్యాన్స్ అకాడమీ, ఎల్‌జి హాసిని, చిక్కాబల్లాపూర్ వారిచే నృత్య ప్రదర్శన
రా.11గం.నుంచి-శ్రీవిఘ్నేశ్వర నృత్యనికేతన్, నెల్లూరు, ఎన్.వైష్ణవి బృందంచే నృత్య ప్రదర్శన
రా.12గం.నుంచి- శ్రీ నటరాజ నృత్యాలయం, ఆర్.శ్రీనివాసరావు విజయవాడ వారిచే నృత్య ప్రదర్శన
రా.1గం.నుంచి- శ్రీ వాసుదేవ నాట్యమండలి, తిరుపతి యం.వాసు వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణరాయభారం నాటకం
రా.3గం.నుంచి శ్రీచైతన్య నాట్య కళామండలి, తిరుపతి యం.చైతన్య వారి ఆధ్వర్యంలో ' శ్రీ అంగధ రాయభారము' నాటకం

# కదలిన కైలాసనాధుని రథం-పులికించెను భక్తుల మనోరథం

## ఇసుకేస్తే రాలనంత రద్దీ: ఉత్సాహంగా నాయకులు





(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)

హరహర మహాదేవా శంభోశంకరా.కరుణించి మము బ్రోవరా అంటూ శివభ క్తులు భోళాశంకరుని రథోత్స వంలోపాల్గొన్నారు.బాధలతో ఉన్న వారు రథోత్స వంలో పాల్గొని సేవలందిస్తే మంచి జరుగుతుందనే భావన ఉంది. ఈ నేప థ్యంలో ఈ ఏడాది రథోత్స వంశనివారం రావటంతో జనం తండోప తండా లుగా కదలి వచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శనివారం ఆదిదేవుని రథత్సో వం కన్నుల పండువగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాలుగుమాడావీధుల్లో సుమారు మూడు గంటల పాటు సాగింది. ఆదివారం కావటంతో యమగండ సమయానికి ముందే స్వామి అమ్మవార్లను అధిరోహింపజేశారు.

**కదిలింది శివరథం ...**

'కదిలింది శివరథం.వికశించింది భక్త జనుల మనోరథం. హర హరమహాదేవ శంభోశంకరాఅంటూ స్వామిరథాన్ని, జైకాళీ,జైభద్రకాళి 'అంటూ సాగించారు. కడలి తరంగాల్లా భక్తజనులు దక్షిణ కైలాసానికి కదలి వచ్చారు. లక్షలాది మంది భక్తులు నాలుగు మాడ వీధుల్లో దేవదేవుని రథోత్ స వానికి తరలి వచ్చారు. ఆయన దివ్యతేజస్సు ను తిలకించటానికి వేయి కళ్ళు అయినా చాలన్నట్లు అలంకారాలు తీర్చి దిద్దారు.భోళాశంకరుని భక్తజనుల హరనామస్మరణతో దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారి రథం వెంటరాగా శ్రీకాళహస్తి పురవీధుల్లో కనువిందు చేస్తు సాగింది.ఈ ఉత్స వాన్ని తిలకించేందుకు లక్షలాది మంది చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి భక్తజన కోటి ఉదయమే చేరి మిద్దెల మీద నుంచి తిలకించటం గమనించదగ్గ విషయం.

**మాడు పగిలే ఎండ లెక్క చేయని భక్తజనం:**

ఓ వైపు మాడు పగలేవిధంగా ఎండకాస్తుంటే శివభక్తులు ఖాతారు చేయక శివ పార్వతుల రథాలను ముందుకు సాగించారు.శ్రీకాళహస్తి పట్టణం కిక్కిరిసింది. మహాశివరా త్రి బ్రహోత్స వాలల్లో రథోత్స వం, తెప్పొత్స వం నిర్వహించడం ఆనవా యితీ. ఆరవరాత్రి బ్రహ్మరాత్రి అంటారు.త్రిపురాసుర సంహారానికి నిదర్శనంగా ఆనందోత్సా హాలతో భక్తజనం నిర్వహించుకునే ఉత్స వాన్ని రథోత్స వం అంటారు. ఆదివారం వేకువజామున లింగోద్భవ దర్శనం అనంతరం రథోత్స వాన్ని నిర్వహించారు.ఆలయంనుంచి సోమస్కంధమూర్తిని ఎంతో ముచ్చటగా అలంక రించి నిప్పాళ మండపంలో ప్రతిష్ఠించి పూజలు జరిపారు.పూర్ణకుంభం సంక ల్పం జరిపారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ ఎస్‌ఎంకె స్వామినాధన్ గురు కుల్,ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి సారధ్యంలో వేదమంత్రాలను ఘోషిస్తుండగా స్థానిక నాయకులు వెంటరాగా వాయులింగేశ్వరుని రథంలో ప్రతిష్టించారు. అమ్మవారి ఉత్స వ మూర్తిని మురారి వారి మండపం వద్ద ప్రత్యేక హారుతులు ఇచ్చిరథం ఎక్కించారు. స్వామి అమ్మ వార్లకు నాడుపరిపాలించిన రాజులు కోట్లరూపాయల విలువ చేసే ఏడు వారాల నగలను అలంకారానికిఉపయోగించటంతో ఎంతో ఆకర్షణీయంగా మారింది. స్వామి రథంలో ఇన్‌చార్జి ప్రధానార్చక కరుణాకర్ గురుకుల్,ఎస్‌ఎంకె పరుశు రాంగురుకుల్, (అచ్చితాస్వామి) కృష్ణమూర్తి గురుకుల్, ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి, నిరంజన్‌గుకుల్‌లు ఆశీనులయ్యారు. ఈ ఉత్స వాలను కార్యనిర్వ హణాధికారి వి.యస్ నాగేశ్వరరావు ,ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఉత్స వ ఇన్‌చార్జిలు హరియాదవ్, లోకేష్‌రెడ్డి,నాగభూషణం పర్యవేక్షించగా పట్టణప్రముఖులు పాల్గొన్నారు. వ్యాఖ్యాతులుగా స్వర్ణమూర్తి, రాజేష్‌కుమార్, గుమ్మడి బాలకృష్ణ విజయసారధిలు వ్యవహారించారు.

**లింగోద్భవం విమర్శల పర్వం:**

శ్రీకాళహస్తీశ్వరాయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో శివరాత్రి పర్వదినాన అర్ధరాత్రి దాటిన తరువాత భోళాశంకరునినంది వాహనంపై దర్శ నం చేసుకున్న భక్తులు నైమిత్త పూజల్లో 11 కాలంలో నిర్వహించే అభిషేకాన్ని లింగోద్భవ అభిషేకం అంటారు. అయితే ఈ ఏడాది లింగోద్భవ అభిషేక దర్శ నంలో వివాదాలు చోటుచేసుకున్నాయి. దాంతో ఇఓ డౌన్ డౌన్, ఇఓ బయటకు రావాలని నినాదాలు వినిపించాయి.ఈ అభిషేకానికి సంబంధించి దర్శనాలకు సంబంధించి కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ వి.యస్.నాగేశ్వరరావు స్థానిక సిబ్బంది అనుభవం అర్చకులసూచనలతో చక్కగా ఏర్పాట్లు చేసినా ఆచరణలో సమన్వయలోపంతో వివాదాలు చోటు చేసుకున్నాయి. లింగో ద్భవ అభిషేకంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి వారి కుటుంబసభ్యులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాల్గొన్నారు.

## మహిళలను మహారాణులను చేసిన జగన్

**- డిప్యుటీ సిఎం నారాయణస్వామి**



ఎస్‌ఆర్‌పురం, మార్చి 9 ప్రభాత వార్త: మహిళలకు ఆర్థికంగా చేయూ తనిచ్చి మహిళలను మహారాణు లను చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని డిప్యుటీ సిఎం నారా యణస్వామి అన్నారు. జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కృపాలక్ష్మీతో కలిసి డిప్యుటీ సిఎం నారాయణస్వామి శనివారం ఎస్ఆర్ పురంలో ఆసరా చెక్కులపంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నారాయణస్వామి మాట్లాడుతూ జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థికృపాలక్ష్మీని ఆదరించాలనికోరారు.తరువాత వైఎస్ఆర్ చేయూత పథకం చెక్కును లబ్దిదారులకుఅందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసీ రమణ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ హరిత కుప్పయ్య, మాజీ జడ్పీటిసీ గురువారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, నాయకులు దిలీప్‌రెడ్డి, మణి, హరిరెడ్డి, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చుక్కావారిపల్లె వద్ద ఏనుగుల గుంపు దాడులు



ఐరాల, మార్చి 9 ప్రభాతవార్త: మండలంలోని చుక్కావారిపల్లె సమీపంలోని పంటపొలాలపై ఏనుగుల గుంపు శుక్రవారం రాత్రి దాడుల చేసి పలువురు రైతులకు చెందిన పంటలను ధ్వసం చేశాయి. చుక్కావారిపల్లె సమీపంలోని అటవీ ప్రాంతం నుండి ఏనుగుల గుంపు శుక్రవారంరాత్రి చుక్కావారిపల్లె పరిసరాలకు చేరుకుని పంటలపై దాడులు చేశాయి. ఈసందర్భంగా చుక్కావారి పల్లెకు చెందిన బాలాజీ, దొరస్వామి, జనార్ధన్‌లకు చెందిన వరి పంటను ధ వ్యంసం చేశాయి. ఈఏనుగుల గుంపు దాడుల్లో వేలాది రూపాయల విలువగల పంటనష్టం జరిగినట్లు తెలుస్తోంది. దాడుల అనంతరం ఏనుగుల గుంపు రిజర్వ్ పారెస్ట్‌లోకి వెళ్ళిపోయినట్లు స్థానిక రైతులు తెలిపారు. బాధితరైతులుపారెస్ట్ అధికారులకు సమాచారం అందిచ దంతో వారు పంట నష్టంను పరిశీలించారు. పంటలకు నష్టం కలిగిస్తుడడంతో రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కన్నుల పండువగా లింగోద్భవ అభిషేకం

**ఆది దంపతుల కళ్యాణ మహోత్సవం**

**ముక్కోటి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు**



చంద్రగిరి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: తొండవాడ స్వర్ణముఖీ నదీతీరాన వెలసియున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలోఅర్చకులు లింగోద్భవ అభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్స వాలను పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. శనివారం ఉదయత్పూర్వం 12.30 గంటలకు భక్తుల శివనామస్మరణల నడుమ లింగోద్భవ అభిషేకం వైభవంగా నిర్వహించారు. ఉదయత్పూర్వం 2 గంటలకు సర్వదర్శనం, ఉదయం 7 గంటలకు వినాయక స్వామి వారికి అభిషేకం, 12.30 గంటలకు భక్తులకు ఉచిత అన్నదానం జరిపించారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు కళ్యాణోత్స వం, ఊంజల్ సేవ ధీపారాధన, ప్రసాద వినియోగం గావించారు.

**-పుట్టాలమ్మ ఆలయంలో..**

స్థానిక శ్రీశ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి (పుట్టాలమ్మ) వారి ఆలయంలో శనివారం దూదేకుల మల్లేశ్వరబాబు దాతృత్వంతో ఉదత్పూర్వం 4 గంటలకు ఆలయ అర్చకులు శివకుమార్‌శర్మ మూలవిరాట్‌కు అభిషేకం, సిద్దపూజ జరి పించారు. అదేవిధంగా దివంగత బొబ్బు మునెమ్మ జ్ఞాపకార్థం బొబ్బు నాదమునిరెడ్డి, బొబ్బు సుబ్రమణ్యం రెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు అన్న దానం చేశారు.ఆలయ పూజారి రోషన్ పాఠక్ భక్తులకు అర్చనలు గావించి, తీర్ధప్రసాదాలు అందజేసిఆశీర్వదించారు. ఆలయ చైర్మన్ మొక్కల వెంకట రమణా రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

**విభాగాల సమన్వయంతో భక్తులకు మెరుగైన సేవలు**



చంద్రగిరి, మార్చి 9 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మో త్స వాలు అంగరంగ వైభవంగాముగిశాయి. తిరుమల శ్రీవారు, శ్రీపద్మావతీ అమ్మవారిని వివాహమాడి శ్రీఅగస్త్యేశ్వరస్వామి వారి సూచనల మేరకు ఆరు మాసాల పాటు శ్రీనివాస మంగాపురంలో అర్చామూర్తిగా వెలిశారని పురాణాలు తెలియజేస్తున్నాయి. టిటిడి ఆధ్వర్యంలో ఈ నెల ఫిబ్రవరి 29 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్స వాలు శుక్రవారం చక్రస్నానంతో ముగిశాయి. ఈ ఉత్స వాల నిర్వహణలో టిటిడి చైర్మన్ భూమనకరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మా రెడ్డి, జెఈఓ వీరబ్రహ్మం, ఛీఫ్ పిఆర్ఓ రవి, ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి,ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్ తేనెపల్లి వెంకట స్వామి, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు పార్ధసారధి, బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఏపిఆర్ఓ తిమ్మారెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్‌తో పాటు విజిలెన్స్, విద్యుత్, గార్డెన్, పారిశుధ్యం, పోలీసు, అర్చక బృందం, శ్రీవారి సేవకులు, ఇతర విభాగాలు సమన్వయంతో పనిచేయడంతో ఎటువంటి అవాంచనీయఘటనలకు అవకాశం లేకుండా బ్రహ్మోత్స వాలు నిర్వి గ్నంగా పూర్తి కావడంతో భక్తుల నుండి అభినందనలు లభిస్తున్నాయి.

-తిరుచ్చి వాహనంపై "శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు"

శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారంశ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

## మళ్ళీ కీలకం కానున్న ఎఎస్ మనోహర్



చిత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త: తెలుగుదేశంలో మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్ క్రీయాశీలకం కానున్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం తనఅనుచరులు,మద్దతుదారులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి గురజాలజగన్మోహన్ విజయం కోసం కృషి చేయనున్నారు. బలిజ సామాజిక వర్గానికి చెందన ఎఎస్ మనోహర్ 1994 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. తరువాత జరి గిన చిత్తూరు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి ఛైర్మన్ అయ్యారు. అనంతరం 1999 అసెంబ్లీ ఎన్నికల్లో మరో సారి చిత్తూరు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.2004ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబుపై విజయంసాధించి అసెంబ్లీలోఅడుగుపెట్టారు. 2009 ఎన్నికల్లో తెలుగు దేశం అధిష్ఠానం తనకు మాట మాత్రం చెప్పకుండా గుడిపాల మండలానికి చెందిన బాలాజీ నాయుడుకు అభ్యర్థిత్వం కేటాయించడంతో అసంతృప్తికి గురైన ఎఎస్ మనోహర్ తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. 2012లో ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో చేరి 2014 ఎన్నికల్లో అభ్యర్థిత్వం దక్కక పోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేశారు. 2019 ఎన్నికల్లో మళ్ళీ తెలుగుదేశం చిత్తూరు టిక్కెట్ ఎఎస్ మనోహర్‌కు కేటాయించడంతో ఆయన ఆ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తరువాత చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశంఇన్‌ఛార్జీ పదవికి రాజీనామా చేసిన మనోహర్ రాజకీయాలకు దూరంగా వుంటూ వ్యాపారాలు చేసుకొంటున్నారు. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు పార్టీలోని సీనియర్ నాయకులందరినీ తెరపైకి తీసుకువచ్చి చిత్తూరులో పార్టీని ఎలాగైనా గెలిపించాలని నిర్ణయించి అందరినీ ఒక తాటిపైకి తీసుకువస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సైతం మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్‌కు ఫోన్ చేసి పార్టీలో క్రీయాశీలకంకావాలని, పార్టీ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో మనోహర్ చిత్తూరులో మళ్ళీ క్రీయాశీలకం కానున్నారు.

## షార్ కాలనీలో చోరీ



సూళ్లూరుపేట, మార్చి 9 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని షార్ శ్రీహరికోట ఉద్యోగులు నివసించే డిఒఎస్ కాలనీలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. కాలనీలోని సి-287లో నివసిస్తున్న జనార్ధన్ శ్రీహరికోటలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. శుక్రవారం సెలవు దినం కావ డంతో తన కుటుంబంతో కలిసి స్వగ్రామంఒజిలికి వెళ్లారు. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు తలుపులు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరు వాలోని 8 సవర్ల బంగారు, 120 గ్రాములవెండిని చోరీ చేసినట్లు జనార్ధన్ పోలీ సులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందిన వెంటనే ఎస్ఐ కోట రహీమ్‌రెడ్డి చోరీ జరిగిన ఇంటికి వెళ్లి పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు. అత్యంతభద్రతఉన్న షార్ కాలనీలో చాలాకాలం తర్వాత చోరీ జరగడం పట్ల కాలనీలోని ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. అంతకుముందు ఈ కాలనీకి సమీపంలో ఉండే డిఆర్‌డిఎల్ కాలనీలో శుక్రవారం రాత్రి ఓ ఇంట్లో చోరీకి దొంగలు విఫలయత్నం చేశారని తెలిసింది. ఈ ఘటనల పట్ల షార్ కాలనీలలో భద్రత ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## ఉత్సవాల్లో పారిశుద్ధ్యం భేష్ ..!



(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయ మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో ఉత్స వాల నిర్వహణకు సంబంధించి ఆలయ అధికారుల సమయపాలన భేష్‌గా సాగింది.ఇక మున్సి పాలిటి సహకారం అద్భుతమని చెప్పవచ్చు.వారం రోజులుగా శివరాత్రి బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో నాలుగురోజులుగా ప్రధాన ఉత్స వాలు జరుగుతున్నాయి. అయితే ఈ ఉత్స వాల్లో దేవస్థానం సహాయకుల్లో మొదటి జాబితాలో మున్సిపాలిటి ఉంది. ముఖ్యంగా నాలుగు మాడవీధులు, సన్నిధి వీధికి సంబంధించి మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు, రేయింబవళ్ళు ప్రత్యేక శ్రద్ద వహించారు. ఆయన సూచనలతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీవాసులు వారి సిబ్బంది రేయింబవళ్ళు పరుగులు తీసారు.రోడ్డు మీద ఒక్క చెత్తముక్క కూడా లేకుండా శుభ్రంచేసారు.శివభక్తులు ఒక్క రోజు జాగరణ చేస్తే కమిషనర్ బ్రహ్మోత్స వాలు ప్రారంభమైనప్పటి నుంచీ ప్రతిరోజూ జాగరణే. వారి సిబ్బం దికి శివరాత్రి చూపించారు. క్రమశిక్షణను తాను ఆచరించి తన సిబ్బందికి మార్గ దర్శకం కావాలనే లక్ష్యంతో ఆయన ప్రతి రోజూ వేకువ జామున 5గంటలకే వీధుల్లో హాజరైకార్మికుల్ని ఉతే _జపరచారు.ఈనేపథ్యంలో తేరువీధికి కార్మికుల్ని సూపర్‌వైజ్ చేయటానికి నలుగురు ఇన్‌చార్జిలుగా నియమించారు. వారు నిత్యం ఉత్స వాల సందర్భంగా పారిశుద్ధ్యంను నిర్వహించారు. జనజాగరణ రోజు కనీసం రాత్రి వేళల్లో దేవుడు ఊరేగింపు పూర్తయిన తరువాత రాత్రి 2గంటలకే పరిశుభ్రతనుపాటించారు.కాగాఇక రథోత్స వం రోజు రథాలు నాలుగుమాడ వీధుల్లో తిరిగి రావటంతోనే పారిశుద్ధ్యం చేపట్టారు.

## రావణబ్రహ్మ వాహనంపై విహరించిన మొగిలీశ్వరుడు



బంగారుపాళ్యం, మార్చి 9 ప్రభాతవార్త: మహ శివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శనివారం ఉదయం రావణ బ్రహ్మ వాహనంపై మొగిలీశ్వరుడు ఊరేగారు. మూల విరాట్‌స్వామి అమ్మవార్లకు అర్చకులు అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ పుష్పాలతో అలంకరించిన రావణ బ్రహ్మ వాహనంపైస్వామి, అమ్మవార్ల ఉత్స వ మూర్తులు వుంచి మంగళవాయిద్యాల నడుమ ఆలయ పుర వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఈఉత్స వానికి బెంగళూరుకుచెందిన సుధారాణి, వెంకటరెడ్డిలు ఉభయదారు లుగా వ్యవహరించారు. ఇందులో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయకుమార్, ఇఓ మునిరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే శుక్రవారం రాత్రి వృషభ వాహనంపై మొగిలీశ్వరస్వామి విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్స వానికి బంగారుపాళ్యం మాజీ జమిందారు స్వర్గీయ సుబ్బరామరాజా కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించారు. రాత్రి 12 గంటల సమయంలో మూల విరాట్ స్వామికి ప్రత్యేక అభిషేక పూజలతో లింగోద్భ దర్శనంను భక్తులు వీక్షించారు.